




# మనం

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం । 20 । సెప్టెంబర్ । 2023 । పేజీలు : 8




# జనంలోకి కాంగ్రెస్ పెద్దలు

## కాంగ్రెస్ హామీల ఇంటింటి ప్రచారం

## వెంట నడిచిన ఆశావహులు



సిద్దిపేట, సెప్టెంబర్ 19 మనం న్యూస్ ప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ పెద్దలు జనం బాటపట్టారు. రాబోయే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతూ జాతీయ స్థాయి నేతలను తెలంగాణలోని నియోజకవర్గాల్లోకి పంపించారు. సిడబ్ల్యూసి సమావేశాలకు హైదరాబాద్ వేదిక కాగా సమావేశాలకు వచ్చిన వారంతా తమవంతు బాధ్యతగా ఒక్కో నియోజకవర్గంలో తిరిగి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అధికారంలోకి వస్తే ముమ్మాటికీ అమలు చేస్తామని, ఒక్కసారి దీవించాలంటూ అభ్యర్థించారు. సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట నియోజకవర్గంలో సిడబ్ల్యూసి సభ్యులు, పంజాజ్ పిసిసి అధ్య క్షులు అమరేందర్ సింగ్ రాజా, హుస్నాబాద్ నియోజకవర్గంలో సిడ బ్ల్యూసి సభ్యులు మోహన్ ప్రకాష్, దుబ్బాక నియోజకవర్గంలో దాద్రానగర్ పిసిసి అధ్యక్షులు మహేష్‌శర్మలు విస్తృతంగా పర్యటించారు. సోనియాగాంధీ స్వయంగా ప్రకటించిన ఆరు గ్యారంటీలను ముమ్మాటికీ అమలు చేస్తామని, ఒక్క ఛాన్స్ ఇవ్వండి

మిగతా 2లో..



# పని చేసేటోళ్లకే ప్రజల దీవెన

- తాగునీటి కష్టాలు తీర్చాము
- ప్రగతి పథంలో నారాయణఖేడ్
- రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, సెప్టెంబర్ 19 మనం న్యూస్ ప్రతినిధిః ఎట్లుండెటోళ్లం నేడు ఎట్లయ్యాం... నాడు ఎట్లుండే పల్లెలు నేడు ఎట్లెయ్యాయి...? నారాయణఖేడ్ గతంలో ఎలా ఉండే... ఇవ్వాళ ఎలా ఉంది.. ఒక్కసారి ఆలోచించండి... పని చేసేటోళ్లకు మీ దీవెనలివ్వండి... అంటూ రాష్ట్ర వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నారు. మాటలు చెప్పడం కాదు చేతల్లో చేసి చూపడమే తెలుసని, కొత్తగా తెచ్చుకున్న తెలంగాణలో

మిగతా 2లో..

# మద్యం అమ్మకాలపై ఉన్న సోయి ప్రజా సంక్షేమంపై లేదు

- భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తున్న కేసీఆర్
- దుబ్బాక నియోజకవర్గంలోని వ్యతిరేకత రాష్ట్రమంతా వ్యాపించాలి
- రాష్ట్ర అభివృద్ధిపై మంత్రి హరీష్‌రావు చర్చకు సిద్ధమా
- రఘునందన్‌రావు సమక్షంలో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి
- బీజేపి పార్టీ కార్యాలయం ప్రారంభించిన హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్



మిరుదొడ్డి, సెప్టెంబర్ 19 మనం న్యూస్ః రాష్ట్రంలో మద్యం అమ్మకాలపై ఉన్న సోయి ప్రజల సంక్షేమంపై లేదని తెలంగాణ రాష్ట్ర భాజపా ఎన్నికల కమిటీ ఛైర్మన్, హుజురాబాద్ శాసన సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో బీజేపి పార్టీ కార్యాలయాన్ని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుతో కలిసి ప్రారంభించారు. దుబ్బాక నియోజకవర్గానికి వచ్చిన ఈటల రాజేందర్‌కు ఎమ్మెల్యే రఘునందన్‌రావుతోపాటు బీజేపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భూములు అమ్ముకుంటే తప్ప పాలన

మిగతా 8లో..

# పని చేసేటోళ్లకే ప్రజల దీవెన

మొదటి పేజీ తరువాయి..

ప్రజల ఆకాంక్షలన్నీ నెరవేర్చడమే లక్ష్యంగా ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నామని, ఈ అడుగుల్లో మీరంతా అండగా ఉండాలన్నారు. మంగళవారం నాడు నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పెద్దశంకరంపేటలో రూ. 564 లక్షలతో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ప్రారంభించి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అదేవిధంగా ఎనహెచ్ 161 హైవే నుండి కట్టెల వెంకటాపూర్ బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ గతంలో నారాయణఖేడ్ ఎట్లుండే.. ఇప్పుడు ఏ విధంగా మా ర్చాము.. తేడా మీరే చూడండి... అభివృద్ధికి అండగా నిలవండి అంటూ కోరారు. తిరిగి రానున్నది ముమ్మాటికీ మూడవసారి కేసీఆర్ ప్రభుత్వమేనని, ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిన ఈ ప్రాంతం నేడు అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడిచిన ఆడపడుచుల వెతలు తీర్చేందుకు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లాల ద్వారా తాగునీటిని అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు విద్యుత్‌ను ఇవ్వలేక పవర్ హాలిడేలు ప్రకటిస్తే బిఆరెఎస్ ప్రభుత్వం 24 గంటల పవర్‌ఫుల్ విద్యుత్ ఇస్తూ బంగారు పంటలు పండేలా అండగా నిలుస్తుందన్నారు. పంటలు పండించడానికి నీళ్లే కాదు అవసరమైన విద్యుత్, చివరి గింజ వరకు ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి అన్నదాతలకు అనుక్షణం అండగా నిలిచిందన్నారు. గతంలో పెద్దశంకరంపేటలో సబ్ మార్కెట్‌ను ప్రస్తుతం పూర్తి స్థాయి మార్కెట్‌గా మార్చి రైతులకు ప్రతి పంటకు మద్దతు ధర అందించేందుకు దోహదం చేస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలకు రూ.15 లక్షల చొప్పున కేటాయించామని, ప్రతి పల్లె, ప్రతి వ్యక్తి అభివృద్ధే తమ



అభిమతమన్నారు. రైతుబంధుతో వ్యవసాయ సాగుకు ఆసరాగా నిలిచామని, నారాయణఖేడ్‌ను మున్సిపాలిటీగా మార్చడంతో డి విజన్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, నిజాంపేట, తడకల్ మండలాలను కొత్తగా ఏర్పాటు చేశామన్నారు. కాళేశ్వరంతో రైతుల సాగునీటి కష్టాలు తీర్చామని, నిజాంసాగర్‌కు నీళ్లు తీసుకువచ్చి బీడు భూములను గోదావరి నీళ్లతో తడిపామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎంఎస్ఐడిసి ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, జెడ్పి ఛైర్మన్ హేమలత శేఖర్‌గౌడ్, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, అదనపు కలెక్టర్ రమేష్, డిసిఎంఎస్ ఛైర్మన్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జనంలోకి కాంగ్రెస్ పెద్దలు

మొదటి పేజీ తరువాయి..

అంటూ అభ్యర్థించారు. వినాయక చవితి రోజున ప్రచారానికి సిడబ్ల్యూసి సభ్యులు వచ్చినప్పటికీ రాబోయే ఎన్నికల్లో టిక్కెట్ కోరుకున్న వారంతా వెంట నడవక తప్పలేదు. కాంగ్రెస్ ఆశావహులంతా సిడబ్ల్యూసి సభ్యులకు ప్రత్యేక స్వాగతం పలుకుతూ తమదైన మార్కును చూపే ప్రయత్నం చేశారు. సిద్దిపేటలో పోటీలో ఉన్న వారంతా ఒకరికొకరు తమ స్టైల్‌ను ప్రదర్శిస్తే హుస్నాబాద్‌లో ఏకంగా రెండు వర్గాలు గొడవపడ్డారు. దుబ్బాకలో శాంతియుతంగా సిడబ్ల్యూసి సభ్యుల ప్రచార కార్యక్రమం ముగిసింది. జనం బాట పట్టిన కేంద్ర కమిటీ సభ్యులంతా ఒక వైపు ఆరు గ్యారంటీలను వివరిస్తూనే మరో వైపు అభ్యర్థులంతా అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉండాలని సూచనస్థాయిగా సూచించారు. అధికారమే లక్ష్యంగా ఢిల్లీ పెద్దలు రాష్ట్ర నాయకత్వంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న క్రమంలో ప్రతి నియోజకవర్గము కాంగ్రెస్ కైవసం కావాలన్నదే లక్ష్యంగా పని చేయాలన్నారు. పార్టీ కోసం పని చేసిన వారు ఎవ్వరైనా టిక్కెట్ ఆశించడంలో తప్పు లేదని, అయితే కొన్ని సమీకరణాలు, పెద్దల అభిప్రాయాల మేరకు టికెట్ల కేటాయింపు జరుగుతుందని, అలాంటప్పుడు ప్రతి ఒక్కరు అభ్యర్థిగానే భావించి క్షేత్ర స్థాయిలో తిరిగినపుడే అనుకున్న లక్ష్యం నెరవేరే అవకాశం ఉంటుందన్నారు. ఏది ఏమైనా కేంద్ర కమిటీ సభ్యులు జనం బాట పట్టడంతో గ్రామీణ స్థాయి కార్యకర్తల్లో కాంగ్రెస్ బలం పుంజుకుందని, ఆరు గ్యారంటీలు అధికారంలోకి తీసుకువస్తాయన్న భరోసా వ్యక్తం చేస్తున్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

### తొమ్మిదవ రోజుకు చేరిన సమ్మె



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 19 మనం న్యూస్ః అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఎదురొకంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు ,యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మ, సిఐటియు జిల్లా నాయకులు రవికుమార్ డిమాండ్ చేశారు. అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు చేపట్టిన సమ్మెలో భాగంగా మంగళవారం సిద్దిపేటలో చేస్తున్న సమ్మె స్థలం నుండి బిజెఆర్ చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వాలు చేపట్టిన అన్ని పథకాల్లో అంగన్‌వాడి టీచర్లు , వర్కర్ల సేవలు వినియోగించుకున్న ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించడంలో ఇలా వ్యవహరించడం సరికాదన్నారు. అందరికీ కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టి నడిపించాలని ప్రభుత్వం ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్చలు జరిపి అంగన్‌వాడి టీచర్లు, ఆయాల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## కోనాయిపల్లి యాదవ సంఘానికి రూ. 5 లక్షలు మంజూరు



### మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్

దౌల్తాబాద్, సెప్టెంబర్ 19, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామంలోని యాదవ సంఘానికి రూ.5 లక్షలు మంజూరైనట్లు మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం రోజున యాదవ సంఘానికి సంబంధిత మంజూరు పత్రాన్ని ఆయన వారికి అందజేశారు. ఈస ఒదర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల ఎంపి ప్రభాకర్‌రెడ్డి పర్యటన సందర్భంగా యాదవ సంఘం సభ్యులు యాదవ సంఘం కావాలని కోరగా వారి కోరిక మేరకు ఇచ్చిన మాట ప్రకారం నేడు యాదవ సంఘం భవనానికి రూ. 5 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపికి యాదవ సంఘం సభ్యుల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అల్లి శేఖర్‌రెడ్డి, యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీపై అనుమానాలు తీర్చాలి

### గ్రామాల్లో వాటర్ ట్యాంకుల నిర్వహణ సరిగ్గా లేదు

### సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధుల ఫైర్

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 19 మనం న్యూస్ః ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీపై సిద్దిపేట అర్బన్ మండలంలోని రైతులకు అనుమానాలు నివృత్తి చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సిద్దిపేట అర్బన్ మండల ప్రజాప్రతినిధులు మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఫైర్ అయ్యారు. లక్ష రూపాయల రుణమాఫీ జరిగిన రైతులు ఎంతమంది రుణ మాఫీ సంబంధిత వివరాలు ఏమిటనే విషయాన్ని ప్రజాప్రతినిధులు అడిగితే బ్యాంకు అధికారులు కానీ వ్యవసాయ శాఖ అధికారులు కానీ క్లారిటీ ఇవ్వడం లేదని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను బ్యాంకు అధికారులు చులకనగా చూడడం సరికాదని, ప్రభుత్వం మాఫీ చేసిన డబ్బులకు ఖచ్చితంగా జవాబు ఇవ్వాల్సిందేనన్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌లను ఎప్పటికప్పుడు శుభ్రపరచడంలో నీటి సరఫరా శాఖ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని, గ్రామాల్లో నెలల తరబడి వాటర్ ట్యాంక్‌లు శుభ్రం చేయకపోవడం వలన అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. అనంతరం విద్యుత్ శాఖ , పంచాయతీ శాఖ, శిశు సంక్షేమ శాఖ , ఐకెపి, ఆర్టీసి,రెవెన్యూ సంబంధిత శాఖలపై చర్చ జరిగింది.



ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సానుకూలంగా స్పందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ శ్రీనివాస్‌రావు తెలిపారు.

**-స్పష్టత లేని అధికారులు**

సర్వసభ్య సమావేశంలో ఆయా శాఖలపై చర్చ జరుగుతున్న సమయంలో




హాజరైన అధికారులు శాఖకు సంబంధించిన వివరాలు చెప్పడంలో స్పష్టత కనిపించలేదు. ఏదో మాట్లాడాలి కాబట్టి రెండు మాటలు మాట్లాడి వెళ్లిపోయినట్లుగా అనిపించింది. భవిష్యత్తులో జరిగే సర్వసభ్య సమావేశానికైనా పూర్తి వివరాలతో అధికారులు వచ్చి క్లారిటీగా మాట్లాడితే బాగుంటుందని ప్రజాప్రతినిదులు చర్చించుకోవడం కనిపించింది. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి అల్లం ఎల్లం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జీడిపల్లి కమలాకర్‌రావు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

# కుటుంబ పాలనకు చరమగీతం



**-కేసీఆర్‌కు బైబై... కాంగ్రెస్ హై హై**

**-ముమ్మాటికీ కాంగ్రెస్‌దే విజయం**

**-పంజాబ్ పిసిసి అధ్యక్షులు అమరేందర్‌సింగ్ రాజా**

సిద్ధిపేట, సెప్టెంబర్ 19 మనం న్యూస్ ప్రతినిధిః అవినీతిలో కూరుకుపోయిన కుటుంబ పాలనకే పరిమితమైన బిఆర్ఎస్ ఇక ఇంటికి పోయే రోజులు ఎంతో దూరంలో లేవని, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేసే కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని పంజాబ్ పిసిసి అధ్యక్షులు అమరేందర్‌సింగ్ రాజా అన్నారు. మంగళవారం నాడు సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ తుక్కుగూడ బహిరంగ సభలో కాంగ్రెస్ అధినేత్రి ప్రకటించిన ఆరు గ్యారంటీలను వివరిస్తూ ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అమరేందర్‌సింగ్ రాజా మాట్లాడుతూ కేసీఆర్ సర్కార్ జనం సర్కార్ కాదని, కుటుంబానికి పరిమితమైన సర్కార్ అన్నారు. అత్యంత కీలకమైన పదవులను కుటుంబంలోని వారికే ఇచ్చి ప్రాధాన్యత లేని పదవులను మిగిలిన వారికి ఇచ్చారన్నారు. విచ్చలవిడి అవినీతిలో కూరుకుపోయిన కేసీఆర్ సర్కార్‌కు రోజులు దగ్గరపడ్డాయన్నారు. మైనింగ్ మాఫియా, లిక్కర్ మాఫియా, కాళేశ్వరం మాఫియాతో లక్షల కోట్ల రూపాయలను జేబుల్లో నింపుకుందన్నారు. గత ఎన్నికల్లో ప్రకటించిన నిరుద్యోగ భృతి ఏమైందని, గిరిజన బంధు ఊసే లేదని, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకు రూ. 10 లక్షల గ్రాంట్ ఏమైందని, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్‌లు ఎక్కడ అని ప్రశ్నించారు. నాడు సర్‌ప్లస్ రాష్ట్రంగా విడిపోయిన తెలంగాణ నేడు కనీసం ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితిలో లేదని, ఇంకా నమ్మితే కేసీఆర్ కుటుంబం తెలంగాణను తాకట్టు పెట్టినా అందులో ఎటువంటి అనుమానమూ లేదన్నారు. ఇష్టారీతిన జిఓలను ప్రకటించడం, వాటిని మాయం చేయడం ప్రభుత్వానికి పరిపాటేనని సాక్షాత్తు హైకోర్టే వందల సంఖ్యలో జిఓలు మాయమయ్యాయని చెప్పిందని, బండారం బయటపడుతుందన్న ఉద్దేశంతో సమాచార శాఖ కమీషన్‌ను కూడా నియమించలేదన్నారు. మద్యం, కాళేశ్వరం ప్రాజెక్టులో దోచుకున్న సొమ్ములో సగభాగమైనా రైతుల సంక్షేమం కోసం ఖర్చు పెట్టిన పాపాన పోలేదన్నారు. ఔటర్ రింగ్ రోడ్డులో అవినీతికి ఎలా పాల్పడిందో అందరికీ తెలుసన్నారు. రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలు ఒక్కసారి చూడాలన్నారు. ప్రతి పేదవాడికి వంద రోజుల పని దినాలు కల్పించడం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను ఇవ్వడం, నిరుద్యోగ భృతిని రూ. 4 వేలు ఇవ్వడం, మహిళలకు ఉచిత ప్రయాణం, రైతుల నుండి ఒక లీటర్‌కు రూ. 80 నుండి రూ. 100లకు పాలను కొనుగోలు చేస్తున్నామన్నారు. అవినీతిలో కూరుకుపోయిన కేసీఆర్ సర్కార్‌కు బైబై చెప్తూ కాంగ్రెస్‌కు హై హై పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, తాడూరి శ్రీనివాస్ గౌడ్, మర్కంటి భవాని రెడ్డి, పూజల హరికృష్ణ, లక్కకరసు సూర్యవర్మ, గూడూరు శ్రీనివాస్, ఇమామొద్దీన్, జిల్లా కాంగ్రెస్‌అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, మార్క సతీష్ గౌడ్, వంగరి నాగరాజు, చొప్పదండి చంద్రశేఖర్, కలీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలి

**మైనర్లు వాహనాలు నడపవద్దు... సిద్దిపేట ట్రాఫిక్ సిఐ రామకృష్ణ**



సిద్ధిపేట అర్బన్, సెప్టెంబర్ 19 మనం న్యూస్ః విద్యార్థినీ విద్యా ర్థులకు పాఠశాల దశ నుండే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని సిద్దిపేట ట్రాఫిక్ సిఐ రామకృష్ణ అన్నారు. గురువారం సిద్దిపేట అర్బన్ మండలం బక్రిచెప్యాల గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. కారణం లేని మరణం ఒక్క రోడ్డు ప్రమాదం మాత్రమేనని, రోడ్డుకు ఇరు వైపులా ఏర్పాటు చేసిన సైన్ బోర్డులు, సలహాలు, సూచనలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ము ఖ్యంగా మైనర్లు వాహనాలు నడపవద్దన్నారు. మైనర్లు వాహనం నడిపినట్లయితే వారిపై చట్టపరం గా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నాగేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



## చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

**మాజీ ఎంపి వినోద్‌కుమార్‌కు వినతి**



చేర్యాల, సెప్టెంబర్ 19 మనం న్యూస్ః చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్‌లు మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్‌రావును కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో కొంత సిద్దిపేట జిల్లా పరిధిలో నాలుగు మండలాలు ఉండడం వల్ల ఏర్పడుత్ను ఇబ్బందుల గురించి వివరించారు. చేర్యాల, కొమురవెల్లి మండలాలు సిద్దిపేట రెవెన్యూ డివిజన్ కింద ఉండడం, దూల్మిట్ట, మద్దూరు మండలాలు హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండడంతో ప్రజలకు అసౌకర్యంగా ఉందన్నారు. అలాగే చేర్యాల మండలాలకు కోర్టు పరిధి సిద్దిపేట కాగా రెండు మండలాలు హుస్నాబాద్ కోర్టుకు కేటాయించారన్నారు. వ్యవసాయ సంబంధిత కార్యాలయం గజ్వేల్‌కు కేటాయించడం జరిగిందని, దాదాపు మండల కేంద్రాల నుండి 50 కి.మీ.ల ప్రయాణించాల్సి వస్తుందన్నారు. చేర్యాల తాలూకాగా ఉన్నప్పుడు అన్ని ఇక్కడే జరిగేవన్నారు. ఇప్పటికైనా వారు చొరవ తీసుకొని చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించేలా చూడాలని వారు కోరారు. ఈమేరకు మాజీ ఎంపి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## కరాటే పోటీలో సిద్ధిపేట విద్యార్థుల ప్రతిభ



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 19 మనం న్యూస్ః ఇటీవల సిద్దిపేటలోని ఎస్.ఆర్.కె పాఠశాలలో జే.కె.ఏ.ఐ. కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు జే.కె.ఐ. న్యాయ నిర్ణేత రాపోలు సుదర్శన్ కిహన్, కట, స్పారింగ్, కుమితేతోపాటు పలు విభాగాల్లో పరీక్ష నిర్వహించారు. ఇందులో 60 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో ఆరెంజ్, గ్రీన్‌తోపాటు పలు బెల్టులు సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల ప్రిన్సిపల్ వెంకట్, భవాని, సువితరెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు కరాటే విద్యను నేర్చుకోవడం ద్వారా శారీరక, మానసిక ఎదుగుదలతోపాటు తమను తాము ఏదైన ఆపద ఎదురైతే రక్షించుకోగలిగే ఆత్మస్థైర్యం లభిస్తుందన్నారు. అదేవిధంగా సమాజంలో అమ్మాయిలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కోవడానికి కరాటే ఎంతో అవసరమన్నారు. అనంతరం కరాటే మాస్టర్ మధు చేతుల మీదుగా శిక్షణ పొంది బ్లాక్ బెల్ట్ పొందిన విద్యార్థులు గాయత్రి, అద్విక్, దుర్గా ప్రసాద్, ఎస్‌జిఎఫ్ జిల్లా లెవల్ కబడ్డీలో ఎంపిక కావడం పట్ల మాస్టర్ మధు వారిని శాలువాతో సత్కరించారు.

## మొక్కు తీర్చుకున్న ముదిరాజ్‌లు




సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 19 మనం న్యూస్ః ముదిరాజ్ హక్కుల కోసం ముదిరాజ్‌లు నిర్వహించిన ముదిరాజ్ మహార్యాలీ విజయవంతం అయినందుకు జిల్లా ముదిరాజ్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం రంగధాంపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవిష్యత్తులో అసెంబ్లీ సీట్లు కేటాయించే పార్టీలు ముదిరాజ్‌లకు రాజకీయ వాటా కల్పించాలని, నామినేటెడ్ పదవుల్లో ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించాలని వారు భగవంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, పడిగె ప్రశాంత్, పుల్లూరు సుధాకర్, ఏదుల నర్సింలు, తోడెంగుల నవీన్, సిద్ధరబోయిన శ్రీనివాస్, తాటికొండ రమేష్, మేడికాయల వెంకటేశం, స్వామి, వెంకటేశ్వర్లు, పడిగె లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న జిల్లా స్థాయి క్రీడలు

**మైదానాన్ని పరిశీలించిన ప్రిన్సిపల్ శోభారాణి**



దౌల్తాబాద్, సెప్టెంబర్ 19, మనం న్యూస్ః మహాత్మా జ్యోతిరావుపూలే బాలుర పాఠశాలలో ఈనెల 21న నిర్వహించనున్న జిల్లా స్థాయి క్రీడలకు సిద్ధం చేస్తున్న మైదానాన్ని ప్రిన్సిపల్ శోభారాణి మంగళవారం పరిశీలించారు. రాష్ట్ర గురుకుల పాఠశాలల కార్యదర్శి మల్లయ్యభట్టు ఆదేశాల మేరకు ఈ నెల 21న ప్రారంభం కానున్న క్రీడా మైదానాన్ని శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థుల క్రీడలకు అనువుగా మైదానం చదును చేయడం జరుగుతుందన్నారు. ఈ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడి. వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో చాగంటి ప్రవచనాలు

**-ఈనెల 30 నుండి అక్టోబర్ 2 వరకు**

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాట్లు**

**-కరపత్రం విడుదల చేసిన ఉత్సవ కమిటీ ప్రతినిధులు**

సిద్దిపేట, సెప్టెంబర్ 19 మనం న్యూస్ ప్రతినిధిః సరస్వతీ పుత్రుడు, ప్రవచన చక్రవర్తి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర్‌రావు ప్రవచనాలు సిద్దిపేటలో జరగనున్నాయని సిద్దిపేట ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. సెప్టెంబర్ 30వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు మూడు రోజుల పాటు మానవీయ విలువలు అనే అంశంపై అద్భుత ప్రవచనాలు జరగనున్నాయని, సిద్దిపేట జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరవనున్నట్లు వారు తెలిపారు. ఈ మేరకు మంగళవారంనాడు స్థానిక రావిచెట్టు హనుమాన్ దేవాలయం భవనంలో చాగంటి ప్రవచనాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నందిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొర్తివాడ లక్ష్మణ్, ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు మాట్లాడుతూ మూడు రోజుల పాటు స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో సాయంత్రం 6:30 నుండి 8:30 గంటల వరకు చాగంటి ప్రవచనాలు ఉంటాయన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చాగంటి ప్రవచనాలను ఇప్పటి వరకు ఆయా మాధ్యమాల ద్వారా మాత్రమే వీక్షించామని, ఇప్పుడు స్వయంగా వినే భాగ్యం రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. ప్రతి రోజు సాయంత్రం 6:30 నుండి 8:30 గంటల వరకు చాగంటి ప్రవచనాలు, అంతకుముందు రెండు గంటల పాటు సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రవచనాల తదుపరి అల్పాహార వితరణ ఉంటుందన్నారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆహ్వానం మేరకు చాగంటి ఎంతో బిజీగా ఉన్నప్పటికీ 'మానవీయ విలువలు' అనే అంశంపై ప్రవచించడానికి సిద్దిపేటకు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చు రమేష్, గందె ఎల్లేశం, పోశెట్టి శ్రీకాంత్, గుడాల శ్రీకాంత్, అనిల్ శ్రీను, యాద శ్రీనివాస్, ఎ. అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





## రెవెన్యూ డివిజన్ సాధించే వరకు పోరాడుతాం

**డ్రైవర్స్ ఓనర్స్ అసోసియేషన్**



చేర్యాల, సెప్టెంబర్ 19 మనం న్యూస్ః చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా సాధించే వరకు పోరాడుతామని లైట్ మోటార్స్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షులు ఎండి. మాలిక్ పేర్కొన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై పాత బస్టాండ్ వద్ద దీక్షలో డ్రైవర్స్ ఓనర్స్ యూనియన్ నాయకులు మంగళవారం కూర్చున్నారు. వీరికి జేఏసి కో చైర్మన్ పూర్మ ఆగంరెడ్డి, జేఏసి యూత్ నియోజకవర్గ నాయకులు గద్దల మహేందర్ కండువా వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన యూనియన్ చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా సాధించే వరకు జేఏసి నిర్వహిస్తున్న ఉద్యమంలో ముందుంటుందన్నారు. ఈ దీక్షలో గౌరవ అధ్యక్షులు ఆడెపు మహేష్, అధ్యక్షులు పచ్చిమడ్ల మహేందర్ గౌడ్, పాక బాలయ్య, రాచకొండ శ్రీనివాస్, తాళ్లపల్లి పర్శరాములు, సాతెల్లి దేవయ్య, ఆడెపు చందు, ముస్త్యాల మహేందర్, పాక శ్రీనివాస్, సిర్ల మురళితోపాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రెవెన్యూ డివిజన్ ప్రకటన చేయకపోతే అధికార పార్టీకి తగిన బుద్ధి చెప్తామని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ అన్నారు. వీరికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జల్లి సిద్ధయ్య సంఘీభావం తెలిపారు.

## బహుజనులకు రాజ్యాధికారంతోనే బతుకులు మారుతాయి

**నేటి సభకు హాజరుకానున్న ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్**



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 19 మనం న్యూస్ః బహుజనులకు రాజ్యాధికారం రావాలని, అది బహుజన సమాజ్ పార్టీతోనే సాధ్యమని బహుజన సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా నాయకులు మంద పాండు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ నేడు సిద్దిపేటలోని శివమ్స్ గార్డెన్‌లో బహుజన దండయాత్ర పేరుతో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్, జాతీయ కో ఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్ పాల్గొంటారన్నారు. ముస్తాబాద్ చౌరస్తా నుండి శివమ్స్ గార్డెన్ వరకు భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో ఎస్సీ, ఎస్టీ, బిసి బహుజన వర్గాల నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల డిమాండ్‌లు వెంటనే పరిష్కరించాలి

**వారికి కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలి**

**సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ అధికార ప్రతినిధి కత్తి కార్తీక గౌడ్**



దుబ్బాక, సెప్టెంబర్ 19 మనం న్యూస్ః అంగన్వాడీలు తమ డిమాండ్‌లు పరిష్కరించాలంటూ గత కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని, వారి డిమాండ్‌లను వెంటనే ప్రభుత్వం తప్పనిసరిగా పరిష్కరించాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి కత్తి కార్తీక గౌడ్ డిమాండ్ చేశారు. మున్సిపల్ పరిధిలోని మహిళా సంక్షేమ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించిన అంగన్‌వాడీల సమ్మెకు ఆమె హాజరై వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులు సేవ చేసే బటులని, వారిని ఎల్లవేళలా ప్రభుత్వం చక్కగా చూసుకోవాలని, వారి డిమాండ్‌లు పరిష్కరించాలన్నారు. వారికి కనీస వేతనం రూ.26 వేలు, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అదేవిధంగా అంగన్వాడి టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షల రిటైర్‌మెంట్ బెనిఫిట్ అందించాలని డిమాండ్‌చ ఏశారు. బ్లాక్‌లెవల్ డ్యూటీలు అంగన్‌వాడిలతో చేయించినట్లయితే అందుకు అదనపు వేతనం చెల్లించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు రూ.500లకే గ్యాస్ సిలిండర్‌తోపాటు ప్రతి నెల రూ.2500లు అందిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ విజయభేరి సభలో చెప్పిన విధంగా ఆరు గ్యారంటీలు ఖచ్చితంగా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్నారు. అనంతరం వారికి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. భాస్కర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు అక్కడే వంటా వార్పు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నల్ శ్రీనివాస్‌రావు, మంచాల మల్లేశం, ఎల్లం, ఐరేని సాయితేజ గౌడ్, అంగన్‌వాడి యూనియన్ కోశాధికారి పద్మ, నాగరాణి, విజయ, పద్మ, సుమతి, లక్ష్మి, రమ, మంజుల, నసీమ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబానికి శాలివాహన సంఘం భరోసా

దౌల్తాబాద్, సెప్టెంబర్ 19, మనం న్యూస్ః ఇటీవల అనారోగ్యంతో మరణించిన జిర్కపల్లి బిక్షపతి కుటుంబానికి కుమ్మరి శాలివాహన యువజన సంఘం సభ్యులు 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిక్షపతి మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. బిక్షపతి కుటుంబానికి అన్ని విధాలా తాము అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో నరేష్, పవన్ కళ్యాణ్, స్వామి, నాగరాజు, రత్నం, రాజు, బాలరాజు, యోగి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో రాణించిన మోడల్ స్కూల్ విద్యార్థులు



దౌల్తాబాద్, సెప్టెంబర్ 19, మనం న్యూస్ః ఇటీవల స్థానిక ఎంజేపి గురుకుల పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి ఎస్‌జిఎఫ్ పోటీల్లో దౌల్తాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు.ఈ పోటీల్లో అండర్ 14 బాలుర విభాగంలో, వాలీబాల్‌లో విజేతలుగా, అండర్ 14 ఖో ఖోలో రన్నరప్‌గా, అండర్ 17 బాలుర విభాగంలో ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్‌లో రన్నరప్‌గా నిలిచారు. అదేవిధంగా బాలికల విభాగంలో అండర్ 14 ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్‌లో విజేతలుగా, అండర్ 17 ఖో ఖో విజేతలుగా నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపల్ యజ్ఞశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఆటల్లో రాణించాలని, ఏ రంగంలోనైనా కష్టపడితే తప్పకుండా విజయం సాధిస్తారన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని సూచిఇంచారు. జిల్లా స్థాయిలో బాగా రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపికై పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్, అల్తాఫ్ హుస్సేన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమానికి బీజేపి కృషి



-ప్రజలను తప్పుదోవ పట్టించడానికే కాంగ్రెస్ గ్యారంటీ కార్డులు

-బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒక్కటే

-బీజేపితోనే ప్రజల కష్టాలు పరిష్కారం

-బిఆర్ఎస్‌కు మాజీ ఎంపిటిసి రాజీనామా

-పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు





దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 19 మనం న్యూస్ః అణగారిన వర్గాల సంక్షేమం కోసం, వారికి దక్కాల్సిన ప్రాతినిధ్యం కోసం కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కేంద్రంలోని నరేంద్ర మోడీ సారథ్యంలోని బీజేపి ప్రభుత్వమని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం దుబ్బాక క్యాంప్ కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన దుబ్బాక మండలం కమ్మరపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి పర్స యాదగిరితోపాటు మరో 20 మందికి బీజేపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ సారథ్యంలోని బిజేపి ప్రభుత్వం అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, నేడు ఎంతో మంది బీజేపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. నేడు దుబ్బాక నియోజకవర్గంలో కూడా ఎంతో మంది బీజేపిలో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డుల పేరుతో ప్రజల్లోకి రావడం సిగ్గుచేటన్నారు. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు. నేడు 50 ఏండ్ల తర్వాత గ్యారంటీ కార్డులతో ప్రజల్లోకి రావాల్సిన దుస్థితి ఎందుకు వచ్చిందో చెప్పాలన్నారు. అదేవిధంగా 2018లో కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎంతమంది ఎమ్మెల్యేలు పార్టీ మారారో, ఎంతమంది కాంగ్రెస్‌లో ఉన్నారో దానిపై పిసిసి చీఫ్ స్పష్టమైన సమాధానం ప్రజలకు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో గెలిచిన వారంతా బిఆరెస్‌లోనే చేరుతారని, రెండు పార్టీలు ఒక్కటే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే గ్యారంటీ కార్డుల పేరుతో ముందుకు వస్తుందన్నారు. గతంలో చాలాసార్లు కాంగ్రెస్ పార్టీకి ఈ ప్రాంత ప్రజలు అవకాశం ఇచ్చారని, రాష్ట్రంలో మార్పు రావాలంటే అది ఒక బీజేపి పార్టీతోనే సాధ్యమన్నారు. 30 ఏళ్ల ఇక్కడి ప్రాంత ప్రజల తీర్పు కేవలం ఒకే పార్టీకి రెండుసార్లు తప్ప మరో మారు అవకాశం దక్కలేదని, ఈసారి కూడా రాష్ట్రంలో అదే జరుగుతుందని, ఇక్కడి ప్రాంత ప్రజలు తమ కష్టాలు తీరాలంటే అది బీజేపి పార్టీతోనే సాధ్యమవుతుందన్న నమ్మకంతో ఉన్నారన్నారు. ఎవరెన్ని పథకాలు తీసుకువచ్చినా ప్రజలు విశ్వసించరని, నరేంద్రమోదీ నాయకత్వాన్ని బలపరిచేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అటు రాస్ట్రంలో దుబ్బాక నియోజకవర్గంలో బీజేపి జెండా ఎగరడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి, కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, నాయకులు దూలం వెంకట్ గౌడ్, మంద అనిల్‌రెడ్డి, సుంకు ప్రవీణ్, మచ్చ శ్రీను, పుట్ట వంశీ, కిష్టమ్మగారి రమేష్‌రెడ్డి, శ్రీకాంత్‌రావు, తొగుట రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలిచ్చారు..ఇండ్లు ఇవ్వరా

### ఆర్డీవో కార్యాలయం ఎదుట లబ్ధిదారుల నిరసన



హుస్నాబాద్,సెప్టెంబర్ 19,(మనం న్యూస్)ః డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీని లక్కీ డ్రా ద్వారా కేటాయించారు. ఇటీవల హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందజేసారు. పట్టాలు అందజేసి పదిహేను రోజులు గడుస్తున్నా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వడం లేదంటే స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట లబ్ధిదారులు నిరసన వ్యక్తం చేసారు. వెంటనే తమకు డబుల్ బెడ్‌రూమ్‌లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ రవీందర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత 15 రోజుల క్రితం ఎమ్మెల్యే సతీశ్ కుమార్ రెండు పడక గదుల ఇండ్ల పట్టాలు ఇచ్చారని, తీరా అక్కడికి వెళ్లి చూస్తే పట్టాల మీద ఉన్న నెంబర్‌లు డోర్లకు వేసి లేకపోవడంతో ఏ ఇండ్లలోకి వెళ్లాలో తెలియని గందరగోళ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంకా కొన్ని ఇండ్లలో పనులు పూర్తి కాలేదని, పనులు చేయడానికి వర్కరులు కూడా ఏవరూ లేరని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఇండ్లకు నెంబర్లు వేసి తమకు కేటాయిస్తే ఎలాంటి గందరగోళం, గోడవలు లేకుండా ఇండ్లలో వెళ్లి పాలు పొంగించుకుంటామన్నారు. వెంటనే అధికారులు స్పందించి త్వరితగతిన ఇండ్లకు నెంబర్లు వేసి తమకు కేటాయించాలని కోరారు. లబ్ధిదారులకు వైఎస్ఆర్‌టిపి నాయకుడు అయిలేని మల్లిఖార్జున్ రెడ్డి మద్ధతు తెలిపారు.

## తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన ఘనత సోనియాదే

-కాంగ్రెస్‌ను మోసం చేసిన కేసీఆర్

-కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గ్యారంటీ కార్డు పక్కా అమలు

-దాద్రానగర్ హవేళీ పిసిసి అధ్యక్షులు మహేష్ శర్మ



దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 19, మనం న్యూస్ః తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, నాడు ఉద్యమాన్ని ప్రజల మనోభావాలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన వ్యక్తి సోనియాగాంధీ అని దాద్రానగర్ హవేళీ పిసిసి అధ్యక్షులు మహేష్ శర్మ అన్నారు. సోమవారం దుబ్బాకలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో చెరుకు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేస్తే ఆంధ్రాలో పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసి కూడా ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. సీఎం కేసీఆర్ కాంగ్రెస్ పార్టీని మోసం చేశారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఏర్పడుతాయనుకుంటే కేవలం కేసీఆర్ కుటుంబానికి మాత్రమే ఉపాధి కలిగిందన్నారు. పేదల పక్షాన నిలిచేది కాంగ్రెస్ పార్టీ అని, నాడు కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు రూ. 400లకే సిలిండర్ లభించిందని, కానీ నేడు రూ. 1200లకు గ్యాస్ సిలిండర్ ధర చేరిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవడం తథ్యమన్నారు. అనంతరం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట వార్డులో కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డులనుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు కొంగర రవి, మున్సిపల్ అధ్యక్షులు యేసురెడ్డి, నాయకులు మంద శ్రీనివాస్, ఆకుల భరత్, మట్ట కిషన్‌రెడ్డి, బాస మధు, బురాని శ్రీకాంత్, డిపి. రాములు, సత్తు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రుల బాటలో తనయురాలు రణం శ్రీనిధి శ్రీనిత్య

దౌల్తాబాద్, సెప్టెంబర్ 19, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండలంలోని లింగాయపల్లి తండాలో గత కొన్ని రోజుల క్రితం విఠల్ పూరి గుడిసె ప్రమాదవశాత్తు దగ్ధమైన విషయం తెలుసుకున్న రణం శ్రీనిత్య తన పుట్టిన రోజున, ఈనెల 29న రణం శ్రీనిధి తన పుట్టిన రోజు సందర్భంగా తల్లిదండ్రుల ఆదర్శంతో హంగు ఆర్భాటాలు లేకుండా నిరుపేదలకు అండగా నిలిచారు. వారి స్ఫూర్తితో విఠల్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి దుప్పట్లు, వంట సామాగ్రిని మంగళవారం అందించారు. కష్టాల్లో ఉన్న వారికి సేవ చేయడం మనందరి కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి, బాలు, దుర్గేష్, శ్రీకాంత్, ప్రకాష్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# వైద్య విద్యలో వినూత్న విప్లవం

### -పల్లెపల్లెకు ప్రభుత్వ వైద్యం

### -మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, సెప్టెంబర్ 19, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల కృషితో రాష్ట్రంలో వైద్య విద్యలో వినూత్న విప్లవం చోటు చేసుకుందని, ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య సుదుపాయాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్నాయని గజ్వేల్ ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని అహ్మదీపూర్‌కు చెందిన కుంట విమలకు రూ. 30 వేలు, శిగుల్ల మధుకు రూ. 28 వేలు, శిగుల్ల మల్లేశంకు రూ.14500, భీమలింగంకు రూ. 60 వేలు, తలారి స్వామికి రూ. 60 వేలు, మమతకు రూ.14500, మంద భాస్కర్‌కు రూ. 32500లు, మంద స్వామికి రూ.39 వేలు, లక్ష్మికి రూ. 25 వేలు సీఎంఆర్‌ఎఫ్ నిధులు మంజూరు కాగా వారికి మంగళవారం రోజున ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఏఎంసి ఛైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందన్నారు. ముఖ్యంగా వైద్య రంగంలో గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్యం అందించేందుకు పల్లెపల్లెకు బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తుందన్నారు. గతంలో ప్రభుత్వాసుపత్రుల్లో పొందలేని సేవలను నేడు ఆసుపత్రులను మెరుగుపరిచి సకల సౌకర్యాలు కల్పిస్తూ అన్ని రకాల వైద్య సదుపాయాలు ప్రజలకు ఉచితంగానే ప్రభుత్వాసుపత్రుల్లో అందించేలా మంత్రి హరీష్‌రావు చొరవ తీసుకుంటున్నారన్నారు. ప్రతి జిల్లాకో వైద్య కళాశాలను ఏర్పాటు చేసి వైద్య విద్యను గ్రామీణ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చారని, దీని ద్వారా డాక్టర్ కావాలన్న ఎంతో మంది విద్యార్థుల ఆశలు నేడు సజీవంగా నిలుస్తున్నాయన్నారు. గజ్వేల్‌లో జిల్లా ఆసుపత్రి ఏర్పాటు చేసి ఆధునిక సౌకర్యాలతో అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షులు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి ఆనందం, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో ఆప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షులు నిజామొద్దీన్, వార్డు సభ్యులు నాంపల్లి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కుర్తివాడ 'గణ'నాథుడికి ప్రత్యేక పూజలు



పాపన్నపేట, సెప్టెంబర్ 19, మనం న్యూస్ః మండల పరిధిలోని కుర్తివాడ గ్రామంలో ఫ్రెండ్స్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో 17 అడుగుల భారీ గణనాథుడిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సార గోపాల్ దంపతులు, మండలి సభ్యులు పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలి సభ్యులు దర్శనానికి వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. అర్చకులు బస్వలింగం పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

### పోలీసులకు ఫిర్యాదు చేసిన వనపర్తి రోహిత్



పాపన్నపేట, సెప్టెంబర్ 19, మనం న్యూస్ః తనపై దాడికి పాల్పడిన దుండగులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మెదక్ జిల్లా యువత విభాగం అధ్యక్షులు వనపర్తి రోహిత్ పాపన్నపేట ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. తాను ఆదివారం ఏడుపాయల దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో దాదాపు రాత్రి 7 గంటలకు మెదక్ వస్తున్న క్రమంలో ఎల్లాపూర్ వద్ద గుర్తు తెలియని దుండగులు బైక్‌లపై మంకీ క్యాప్‌లు వేసుకొని కర్రలతో వచ్చి తనపై దాడి చేసి గాయపరిచారని, అయినప్పటికీ చాకచక్యంగా తప్పించుకు న్నానని ఫిర్యాదు పేర్కొన్నారు. తనపై దాడి చేసిన వ్యక్తులను గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులను ఫిర్యాదు చేయగా పాపన్నపేట పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## ఎలాంటి అనుమతుల్లేకుండా స్మశానవాటిక స్థలాన్ని ఆక్రమించిన బిల్డర్



అమీన్‌పూర్, సెప్టెంబర్ 19, మనం న్యూస్ ప్రతినిధిః అమీన్‌పూర్ మున్సిపల్ పరిధి బీరంగూడలోని సర్వే నెంబర్ 842, 843లో గల స్మశాన వాటికకు సంబంధించి లోపలికి వెళ్లవలసిన భూమిలో 30 ఫీట్లు వదిలి వేయకుండా స్మశాన వాటికలోకి వెళ్లాల్సిన భూమిని కూడా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా షెడ్లు వేస్తూ లే అవుట్ డాక్యుమెంట్లు కాకుండా తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి స్మశాన వాటికి భూమిని ఆక్రమించారంటూ బీరంగూడ గ్రామస్తులు , నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మశాన వాటిక భూమిని ఆక్రమించడానికి వారు తీవ్రంగా ఖండిస్తూ పార్టీలకతీతంగా ఉమ్మడిగా గ్రామస్తులు మున్సిపల్ ఛైర్మన్ నందారం నరసింహా గౌడ్, కౌన్సిలర్లు ఎడ్ల రమేష్ సంధ్యల సహకారంతో స్మశాన వాటికి భూమిని కాపాడుకోవాలంటూ ఆందోళనకు దిగారు. రంగంలోకి దిగిన టిపిఓ పవన్ కుమార్ బృందం సర్వే నెంబర్‌ను పరిశీలన చేసి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు వెనుదిరిగారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ అధికారులు తగు చర్యలు తీసుకోకపోతే బీరంగూడ గ్రామస్తులంతా కలిసి షెడ్డు నిర్మాణాన్ని కూల్చివేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సత్యనారాయణ, ఇంద్రేశం, ప్రకాష్, ఇంద్రేశం, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పటాన్‌చెరు మాజీ ఎంపిపి కోకల శ్రీనివాస్, బంటు రమేష్, గుట్టమీద చిన్న వీరే, దాస్, నక్కల కిష్టయ్య, దండు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.




## చింతా ప్రభాకర్‌కే పిఆర్‌టియు పూర్తి మద్ధతు

### పిఆర్‌టియు సభ్యులు

సంగారెడ్డి, సెప్టెంబర్ 19, మనం న్యూస్ః వచ్చే ఎన్నికల్లో పిఆర్‌టియు సంఘం పూర్తి మద్ధతు చింతా ప్రభాకర్‌కే ఉంటుందని పిఆర్‌టియు సభ్యులు పేర్కొన్నారు. జిల్లా కార్యాలయానికి స్థలం కేటాయించిన సందర్భంగా చింతా ప్రభాకర్‌ను పిఆర్‌టియు సభ్యులు మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి మిఠాయి తినిపించి శాలువాతో సన్మానించారు. పిఆర్టియు కార్యాలయానికి మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ప్రొసీడింగ్ అందుకున్నామని, పిఆర్‌టియు జిల్లా కార్యాలయానికి స్థలం కేటాయించడంలో కీలక పాత్ర పోషించిన చింత ప్రభాకర్‌కు ధ్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్‌టియు సంఘం పూర్తి మద్ధతు ప్రభాకర్‌కే ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రూ.2.75 లక్షల ఎల్‌ఓసి పత్రాలు అందించిన చింతా ప్రభాకర్



సంగారెడ్డి, సెప్టెంబర్ 19, మనం న్యూస్ః ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సీఎంఆర్‌ఎఫ్ అండగా నిలుస్తుందని టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో సదాశివపేట మండలం మార్చిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఫకీర్ ఇస్మాయిల్ వైద్యం కోసం రూ. 2.75 లక్షల ఎల్‌ఓసి పత్రాలను టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్ మంగళవారం అందించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం సహాయం అందిస్తుందన్నారు. ఎల్‌ఓసిని మంజూరు చేయించిన చింతా ప్రభాకర్‌కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఫకీర్ ఇస్మాయిల్, సాహబ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దుబ్బాక టికెట్ అధిష్టానమే నిర్ణయిస్తుంది

**ఎవరికి టికెట్ ఇచ్చినా సహకరించాల్సిందే**

**సిడబ్ల్యూసి ప్రత్యేక సభ్యులు,**

**దాద్రానగర్ పిసిసి అధ్యక్షులు మహేష్ శర్మ**

దుబ్బాక, సెప్టెంబర్ 19 మనం న్యూస్ః దుబ్బాక టికెట్ అధిష్టానమే నిర్ణయిస్తుందని, అందుకు పార్టీ నాయకులు కట్టుబడి ఉండాలని సిడబ్ల్యూసి ప్రత్యేక సభ్యులు, దాద్రానగర్ పిసిసి అధ్యక్షులు మహేష్ శర్మ అన్నారు. సోమవారం దుబ్బాక నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న ముగ్గు నాయకులను ప్రజల నుండి ఎలాంటి స్పందన ఉందో తెలుసుకోవడానికి విచ్చేసిన సిడబ్ల్యూసి ప్రత్యేక సభ్యులు మహేష్ శర్మకు కాంగ్రెస్ ప్రచార కమిటీ మెంబర్ కత్తి కార్తీక గౌడ్ పార్టీ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం దాద్రానగర్ పిసిసి అధ్యక్షులు మహేష్ శర్మతో కలిసి కత్తి కార్తీక గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆరు అంశాలపై డిక్లరేషన్ చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం దుబ్బాకలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న ముగ్గురిలో ఎక్కువ మెజార్టీ ఉన్న వారికి టికెట్ విషయంలో మేము ఇచ్చే సర్వేపై అధిష్టానం టికెట్ ఎవరికి ఇవ్వాలో నిర్ణయిస్తుందన్నారు. టికెట్ ఇచ్చిన వారికి మిగతా నాయకులు సహకరించి దుబ్బాకలో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిజ్జ భూపాల్ గౌడ్, శేఖర్, శ్రీనివాస్, సాయిచరణ్ గౌడ్, బొడ్డు రాజు, డప్పు రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.








**సింహగర్జన యూత్ ఆధ్వర్యంలో**

## వెలిసిన గణనాథుడు

**మొదటి రోజు విశేష**

**పూజలు నిర్వహించిన సభ్యులు**



మిరుదొడ్డి, సెప్టెంబర్ 19, మనం న్యూస్ః మిరుదొడ్డి మండల కేంద్రంలోని సింహగర్జన యూత్ ఆధ్వర్యంలో 17వ వార్షికోత్సవం పురస్కరించుకొని గణనాథున్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా మొదటి రోజున గణనాథుడికి యూత్ సభ్యులు విశేష పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు లింగాల సదానందరెడ్డి మాట్లాడుతూ మిరుదొడ్డిలో సింహగర్జన యూత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం గణనాథున్ని నెలకొల్పడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం సోమవారం రోజున వినాయక చవితి సందర్భంగా నెలకొల్పిన గణనాథుడు నవరాత్రుల పాటు సింహగర్జన యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అందుకోనున్నారని, ప్రతి రోజు మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి పూజలో భాగస్వాములై గణనాథుని ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కవిరాజ్, సుధాకర్, అంజి, అనిల్‌రెడ్డి, సాగర్, సందీప్‌రెడ్డి, సంతు, అంజి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# అధికారం కాంగ్రెస్‌దే

**- తెలంగాణ ప్రజలకు సోనియా భరోసా**

**- ఇంటి ఇంటికి తిరిగి పథకాలను వివరించాలి**

**- సిడబ్ల్యూసి సభ్యుడు మోహన్ ప్రకాశ్**

హుస్నాబాద్,సెప్టెంబర్ 19,(మనం న్యూస్)ః తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సిడబ్ల్యూసి మెంబర్ మోహన్ ప్రకాశ్ అన్నారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల తుక్కుగూడ సభలో సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటి పథకాలను ప్రజలకు వివరించారు. ఆనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిడబ్ల్యూసి సభ్యుడు మోహన్ ప్రకాశ్ మాట్లాడుతూ ప్రజలకు కాంగ్రెస్ గ్యారంటి కార్డుతో భరోసా కల్పించిందన్నారు. అవినీతి ప్రభుత్వం కేసీఆర్‌కు చరమగీతం పాడాలన్నారు. మహిళల కోసం మహిళ లక్ష్మి పథకం తీసుకువచ్చామన్నారు. రైతుల కోసం రైతు భరోసా పథకం తెచ్చామని రైతులకు ఎకరానికి రూ.15 వేలు, కౌలు రైతులకు కూడా అందజేస్తామని ఆయన తెలిపారు. గృహజ్యోతి పథకంతో ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్‌ను అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి ఇల్లు లేని వారికి ఇంటి స్థలం అండ్ రూ.5 లక్షలు అందజేస్తామన్నారు. ఉద్యమకారులకు 250 చ.గ.స్థలం ఇస్తామన్నారు. విద్యార్థుల చదువుల కోసం విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. వృద్ధులకు, చేనేత, చేతి వృత్తుల అన్ని విధాల పింఛన్ దారులకు రూ.4 వేలు పింఛన్ అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్‌లు, ఆయా మండలాల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, కంది తిరుపతిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు బంక చందు, ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు బూరుగు కిష్టస్వామి, వెన్నరాజు, కార్యకర్తలు, నాయకులు, తదితరులున్నారు.



# మద్యం అమ్మకాలపై ఉన్న సోయి ప్రజా సంక్షేమంపై లేదు

మొదటి పేజీ తరువాయి..

నడవని పరిస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేట తరహాలో దుబ్బాక నియోజకవర్గంలో రోడ్లు, భవన నిర్మాణాల పనులు చకచకా జరుగుతున్నాయని గుర్తు చేశారు. దుబ్బాక ఉప ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రం ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందన్నారు. విమర్శలు చేసే నాయకులకు చెంప పెట్టుగా దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. మద్యం అమ్మకాలతోపాటు కోకాపేట భూముల అమ్మకాలపై సీఎం కేసీఆర్‌కు ఉన్న చిత్తశుద్ధి రాష్ట్ర ప్రజలపై లేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓట్లు దండుకోవడం కోసం బిసిబంధు, దళితబంధు పేర్లతో రాష్ట్ర ప్రజలను మోసం చేసేలా కేసీఆర్ కుట్ర పన్నుతున్నారన్నారు. గ్రామగ్రామాన బెల్టు షాపులు ఏర్పాటు చేయడంతో అనారోగ్యానికి గురై ప్రజలు ఆసుపత్రులపాలవుతున్నా మద్యం షాపులను మాత్రం నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. జిల్లాలో పాలనపై దృష్టి పెట్టాల్సిన కలెక్టర్లు మద్యం





షాపులు నడిచేలా చర్యలు చేపట్టడం కేసీఆర్ పాలనకు అద్దం పడుతుందన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో మొదలైన వ్యతిరేక రాష్ట్ర వ్యాప్తంగా వ్యాప్తి చెంది కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చాలన్నారు. తెలంగాణలో అభివృద్ధి జరుగుతుందని చెప్పే మంత్రి హరీష్‌రావు చర్చకు సిద్ధమా అంటూ ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. దుబ్బాక నియోజకవర్గంపై మంత్రి హరీష్‌రావు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. తెరాస నాయకులు మాటలు కోటలు దుంకడం కాకుండా చేతనైతే అభివృద్ధి చేసి చూపించాలని హితవు పలికారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ యావత్ తెలంగాణ దుబ్బాక వైపు చూస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రతిపక్ష పార్టీలతోనే సాధ్యమవుతుందన్నారు. 2018లో రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో చెప్పిన సీఎం కేసీఆర్ నేడు మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓట్ల కోసం రుణమాఫీ చేయడం జరిగిందన్నారు.



ఒక గొంతును ఆపాలని చూస్తే కార్యకర్తలు వేయి గొంతులై లేవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని డబ్బులు పంచినా ప్రజలు మాత్రం బీజేపికి పట్టం కట్టనున్నారన్నారు. బీజేపి అధికారంలోకి రాగానే ఇంట్లో ఇద్దరికి పెన్షన్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికార పార్టీ ఇచ్చే ఆకతాయిలకు దుబ్బాక నియోజకవర్గ ప్రజలు ఆగం కావద్దని, ప్రజల పక్షాన నిలబడే ఎమ్మెల్యే రఘునందన్‌రావును లక్ష పై చిలుకు మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్బర్‌పేట భూంపల్లి మండల అధ్యక్షులు అరిగె కృష్ణ, మిరుదొడ్డి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు, బీజేపి నాయకులు బిక్షపతి, రోశయ్య, మల్లేశం, సాయిలు, జలంధర్‌రెడ్డి, నర్సింలు, శ్రీరామ్, యాదగిరి, సుమన్, చంద్రంతోపాటుదుబ్బాక, మిరుదొడ్డి, అక్బర్‌పేట మండలాల బీజేపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తుక్కుగూడలోని హామీలు తుక్కు తుక్కులే

### ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



గజ్వేల్, సెప్టెంబర్ 19, మనం న్యూస్ః కాంగ్రెస్ పార్టీ హామీలు చూస్తుంటే సూది పోయింది సూది దొరికి వచ్చిన వాళ్లకి కిలో చక్కెర అన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడలో ఇచ్చిన హామీలు ఉన్నాయని, అవన్నీ తుక్కు తుక్కులే అని ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం రోజున ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తుక్కుగూడలో కాంగ్రెస్ బహిరంగ సభలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ తుక్కుతుక్కులే అని విమర్శించారు. 70 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ తెలంగాణకు, దేశానికి చేసిందేమీ లేదని, గతంలో చేసిన స్కీములు, స్కామ్‌లు చేస్తూ దోచుకోవడం, దాచుకోవడం తప్ప అభివృద్ధి సంక్షేమం శూన్యమన్నారు. అసలు కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీయా లేదా ప్రాంతీయ పార్టీయా అని విమర్శించారు. సీఎం కేసీఆర్ తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కాపీ కొట్టారని ఎద్దేవా చేశారు. కర్నాటకలో ఇచ్చిన హామీలు నెరవేర్చక కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కకావికలమవుతుందన్నారు. కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులను, ప్రభుత్వాన్ని అడుగడుగునా అడుగుతున్నారన్నారు. తుక్కుగూడ సభలో కాంగ్రెస్ పార్టీ హామీలు చూస్తే వారివన్నీ బూటకపు హామీలే అని పూర్తిగా స్పష్టమవుతుందన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలకు దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ ఫలాలను , అభివృద్ధి కార్యక్రమాలను నేరుగా అవినీతి లేకుండా గడపగడపకు అందిస్తున్నారన్నారు. గత కాంగ్రెస్ హయాంలో యూరియా దొరకక విత్తనాలు దొరకక రైతులు రోడ్లపైకి వచ్చి ఆత్మహత్య చేసుకున్న రోజు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు చైతన్యవంతులని, కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఖతం చేస్తారన్నారు.

## పాటతోనే లొల్లి

- ఓ పక్క కార్యకర్తల కొట్లాట

- మరోపక్క అగ్రనేతల ప్రచారం... భగ్గుమన్న వర్గపోరు

- సిడబ్ల్యూసి నేత ఎదుటే కార్యకర్తల కొట్లాట



హుస్నాబాద్,సెప్టెంబర్ 19,(మనం న్యూస్)ః సోనియా గాంధీ తుక్కుగూడ విజయభేరి సభలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించేందుకు హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో వినాయక చవితి రోజున ప్రచారాన్ని చేపట్టారు. ఈ ప్రచారానికి ముఖ్య అతిథిగా ఢిల్లీ నుండి ఏఐసిసి కార్యదర్శి, సిడబ్ల్యూసి మెంబర్ మోహన్ ప్రకాశ్ హజరైనారు. ఈ సందర్భంగా కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిలు సైతం హజరయ్యారు. ప్రచారంలో భాగంగా ఆ ఇద్దరు నేతలు ఒకే దగ్గర ఉండాల్సి రావడంతో ఎవరికి వారే తమ నాయకులకు జై కొడుతూ పెద్ద ఎత్తున



నినాదాలు చేసారు. ఇదే సమయంలో ఇద్దరు నేతలు ఏర్పాటు చేసిన రెండు వాహనాలు సౌండ్‌తో పెట్టడంతో డి.జే.సౌండ్‌లో పొన్నం ప్రభాకర్ సాంగ్ వేయడంతో అల్గిరెడ్డి వర్గం పొన్నం వర్గం మధ్య గొడవకు కారణమైంది. ఆధిపత్య పోరులో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి వర్గాలుగా నాయకులు చీలిపోయి, ఏఐసిసి కార్యదర్శి, సిడబ్ల్యూసి మెంబర్ మోహన్ ప్రకాశ్ ఎదుటనే దాడి చేసుకోవడం...ఓ వర్గానికి చెందిన నేత వెన్న రాజుకు పెదవి పగలడంతో రక్తస్రావం కారి స్వల్ప ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. ఆనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఇద్దరు నేతలు పాల్గొని మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపడుతామని తెలిపారు. ఇన్ని ఏండ్లలో కాంగ్రెస్ ఇలాంటి గొడవలు ఎప్పుడూ కాలేదని కాంగ్రెస్ అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అన్నారు. ఎన్ని మాటలు చెప్పినప్పటికి సమావేశం ముగిసిన తర్వాత మళ్లీ పొన్నం వర్గం ఓ వైపు..అల్గిరెడ్డి వర్గం మరోవైపు చీలికగా చెరో దారి వెళ్లారు. భవిష్యత్తులో కాంగ్రెస్ టికెట్ ఎవరికచ్చిన నాయకులంతా ఏకతాటి పై వచ్చి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తారా లేదంటే వేరే దారి చూసుకుంటరా చూడలాంటే మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే.




## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 19, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల పరిధిలోని గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కోరిక మేరకు పాఠశాల విద్యార్థులకు అవసరమైన బ్యాగులను ఎడ్యుకేట్ అండ్ ఎన్‌రిచ్‌మెంట్ ఫౌండేషన్ ఛైర్మన్ ప్రతీక్ శీల మంగళవారం ఎస్‌ఎంసి కమిటీకి అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు గార్లపాటి మధుసూదన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు రూ. 20 వేల విలువ చేసే స్కూల్ బ్యాగులు అందించినట్లు తెలిపారు. అనంతరం హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందించిన ఫౌండేషన్ సభ్యులు గార్లపాటి మధుసూదన్‌కు, సహకరించిన ఉపాధ్యాయులు రామకృష్ణరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.